Total No. of Printed Pages : 3

# తెలుగు పండిత శిక్షణా కోర్సు పరీక్ష, July, 2018

# 101 - T

## పేపరు – I : వర్తమాన భారతదేశంలో విద్య

## PAPER - I : Education in Emerging India

**సమయం : 3 గంటలు** **గరిష్ఠ మార్కులు : 100**

### సెక్షన్ – I

**3 × 12 = 36**

**సూచనలు :**

(i) క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 500 పదాలలో సమాధానములు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **12** మార్కులు.

**1.** విద్యను నిర్వచించి, విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధికి విద్య ఏ విధంగా సహకరిస్తుంది – చర్చించండి.

**లేదా**

మొదలియార్ లేదా సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్ సూచించిన విద్యాలక్ష్యాలను వివరించండి.

**2.** భారతదేశాన్ని ఆధునికీకరణం చేయుటలో ఉపాధ్యాయుని పాత్రను విశ్లేషించండి.

**లేదా**

రూసో విద్యాతత్వాన్ని వివరించండి.

**3.** బాలల హక్కుల ఆవశ్యకతను తెలియజేయండి.

**లేదా**

కొఠారి కమిషన్ సూచించిన పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత అవసరాన్ని చర్చించండి.

**సెక్షన్ - II** 8 × 6 = 48

**సూచనలు :**

*(i)* క్రింది వాటిలో ఏవేని **ఎనిమిది** ప్రశ్నలకు 200 పదాలలో సమాధానములు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **6** మార్కులు.

**4.** విద్యా పరిధిని వివరించండి.

**5.** విద్యార్థి కేంద్రీకృత విధానం అంటే ఏమిటి?

**6.** షెడ్యూల్డ్ కులాల విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవి?

**7.** ఉపాధ్యాయులకు వృత్తిపరంగా అభివృద్ధి చెందడానికి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలి?

**8.** కంప్యూటర విద్య ప్రయోజనాలు ఏవి?

**9.** నల్లబల్ల పథకం (OBB) ప్రతీ పాఠశాలలకు కనీస సౌకర్యాలు అందించింది – వ్యాఖ్యానించండి.

**10.** ఆదర్శవాదం లోని ఉపాధ్యాయుడిలా ప్రస్తుత ఉపాధ్యాయుడు ఉండడాన్ని సమర్థిస్తారా?

**11.** సార్వత్రిక ప్రాథమిక విద్యా లక్ష్యాలేవి?

**12.** గుణాత్మక విద్యను అందించడంలో ప్రభుత్వంచే జాతీయ, రాష్ట్రస్థాయిల్లో నిర్వహించబడుతున్న సంస్థలు ఏవి?

**13.** జీవన నైపుణ్యాలను గురించి సంక్షిప్తంగా వ్రాయండి.

## సెక్షన్ - III

**8 × 2 = 16**

**సూచనలు :**

(*i*) ప్రతి ప్రశ్నకు 50 పదాలలో సమాధానములు రాయండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

**14.** విద్యా విధులను పేర్కొనండి.

**15.** గుణాత్మక విద్య అనగా నేమి?

**16.** విద్యకు విస్తృతార్థం ఏమిటి?

**17.** సమాజ శాస్త్రం అర్థం రాయండి.

**18.** పూర్వ ప్రాథమిక విద్యా సంస్థలు ఏవి? వాటి పనితీరుపై సంక్షిప్త వ్యాఖ్య చేయండి.

**19.** UNICEF పూర్తి రూపం రాయండి.

**20.** ప్రయోజన విద్య అర్థం తెలపండి.

**21.** నిలుపుదల అనగా నేమి?

---

Total No. of Printed Pages : 3

**తెలుగు పండిత శిక్షణా కోర్సు పరీక్ష, July, 2018**

# 102 - T

**పేపరు – II : విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం**

**PAPER - II : Educational Psychology**

**సమయం : 3 గంటలు** **గరిష్ఠ మార్కులు : 100**

**సెక్షన్ – I** **3 × 12 = 36**

**సూచనలు :**

*(i)* క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు **500** పదాలలో సమాధానములు వ్రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **12** మార్కులు.

**1.** అభ్యసన బదలాయింపు అనగా నేమి? అభ్యసన బదలాయింపు రకములను ఉదాహరణలతో వివరింపుము.

**లేదా**

మానసిక ఆరోగ్యం అనగా నేమి? ఏవేని ఐదు రక్షక తంత్రాలను (Defense mechanisms) ఉదాహరణలతో వివరింపుము.

**2.** కోల్‌బర్గ్ నైతిక వికాస సిద్ధాంతమును మరియు దాని తరగతి గది అనువర్తనాలను వివరింపుము.

**లేదా**

మంత్రణం (Counselling) లోని వివిధ రకాలను వివరించండి. ప్రస్తుత పరిస్థితులలో మంత్రణం యొక్క ఆవశ్యకత ఏమిటి?

**3.** 'ప్రజ్ఞ' కు ఏవైనా రెండు నిర్వచనాలు వ్రాయుము. వివిధ రకాల ప్రజ్ఞా పరీక్షలను తగు ఉదాహరణలతో వివరింపుము.

**లేదా**

విద్యా మనోవిజ్ఞాన శాస్త్రంలో ప్రయోగ పద్ధతిని గురించి వివరించండి. ప్రయోగ పద్ధతి యొక్క ప్రయోజనాలను, పరిమితులను తెల్పుము.

**సెక్షన్ – II** 8 × 6 = 48

**సూచనలు :**

(i) క్రింది వాటిలో ఏవేని **ఎనిమిది** ప్రశ్నలకు 200 పదాలలో సమాధానములు వ్రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **6** మార్కులు.

4. విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం యొక్క అర్థం మరియు పరిధిని గూర్చి వ్రాయుము.

5. పెరుగుదల మరియు వికాసముల మధ్య గల భేదములను వ్రాయుము.

6. శాస్త్రీయ నిబంధన సిద్ధాంతము యొక్క తరగతి గది అనువర్తనాలను వ్రాయుము.

7. సాంఘిక మితిని గూర్చి వ్రాయుము.

8. మానసిక వైకల్యమునకు గల కారణాలను వివరింపుము.

9. విద్యార్థులలో ఒత్తిడికి గల కారణాలు ఏమిటి? విద్యార్థులలో ఒత్తిడిని తగ్గించుటకు ఏవైనా రెండు పద్ధతులను వ్రాయుము.

10. చర్యాత్మక పరిశోధనలోని వివిధ సోపానాలను వ్రాయుము.

11. 'సామూహిక గతిశీలత' యొక్క పరిజ్ఞానం వలన ఉపాధ్యాయునికి కలిగే ప్రాధాన్యత ఏమిటి?

12. ఈ క్రింది దత్తాంశమునకు సగటు, మధ్యగతము మరియు బాహుళకం లెక్కించుము:

5, 12, 8, 6, 14, 13, 8, 8, 16

13. ప్రజ్ఞాలబ్ది (IQ) భావనను వివరింపుము.

## సెక్షన్ – III

8 × 2 = 16

**సూచనలు :**

(i) ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క దానికి సుమారు 50 పదాలలో సమాధానములు వ్రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

14. కౌమారులు (Adolescents) ఎదుర్కొనే ఏవేని రెండు సమస్యలు వ్రాయుము.

15. డిస్ లెక్సియా (Dyslexia) అనగా నేమి?

16. స్వల్పకాల స్మృతి మరియు దీర్ఘకాల స్మృతులకు ఒక్కొక్కదానికి ఒక ఉదాహరణనిమ్ము.

17. సామాన్య సంభావ్యతా వక్రం యొక్క ఏవేని రెండు లక్షణాలు వ్రాయుము.

18. మూర్తిమత్వాన్ని అంచనా వేసే రెండు ప్రక్షేపకేతర పరీక్షలను పేర్కొనుము.

19. ఉపగమ–పరిహార సంఘర్షణకు ఉదాహరణ నిమ్ము.

20. 'ప్రేరణ' ను నిర్వచింపుము.

21. ఆత్మభావన అనగా నేమి?

---

తెలుగు పండిత శిక్షణా కోర్సు పరీక్ష, July, 2018

# 103(A) - T

## పేపరు – III, పార్టు – ఎ : పాఠశాల యాజమాన్యం

## PAPER - III, Part - 'A' : School Management

సమయం : 1½ గంటలు గరిష్ఠ మార్కులు : 50

---

**సెక్షన్ – I** $2 \times 12 = 24$

**సూచనలు :**

*(i)* క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 500 పదాలలో జవాబులు వ్రాయుము.

*(ii)* ప్రతి ప్రశ్నకు **12** మార్కులు.

**1.** "సర్వ శిక్ష అభియాన్" (SSA) అనగా నేమి? దాని ఆశయములు మరియు లక్ష్యములను పేర్కొనండి.

**లేదా**

ఒక పాఠశాలలో నిర్వహించాల్సిన వివిధ రకాలైన 'రికార్డులు మరియు రిజిష్టర్లు' ను తెలుపండి. వాటి నెట్లు నిర్వహించెదరు? వాటి నిర్వహణ వలన కలుగు ప్రయోజనాలను తెలపండి.

**2.** 'పాఠశాల గ్రంథాలయము' అనగా నేమి? దాని విధులు ఏమి? గ్రంథాలయమును ప్రభావవంతంగా వినియోగించుటలో ఉపాధ్యాయుని పాత్రను గూర్చి వివరించండి.

**లేదా**

'నాయకత్వంలోని వివిధ రకాలను' వివరించి వాని యొక్క లక్షణాలను వ్రాయండి.

## సెక్షన్ - II

**3 × 6 = 18**

**సూచనలు :**

(i) ఈ క్రింది వాటిలో ఏవేని **మూడు** ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 200 పదాలలో జవాబులు వ్రాయుము.

(ii) ప్రతి ప్రశ్నకు **6** మార్కులు.

3. "పాఠశాల విద్యా సంచాలకుని" (DSE) బాధ్యతలను తెలుపండి.

4. ఒక పాఠశాలలోని 'వనరుల సమీకరణ' గూర్చి సంక్షిప్తంగా వ్రాయండి.

5. 'భావి పాఠశాల' అనగా నేమి? దాని ప్రాముఖ్యత ఏమి?

6. ఒక 'ఉపాధ్యాయుని విధులను' పేర్కొనండి.

7. విద్యా రంగంలో 'సాధనా పూర్వక నాయకత్వం' ప్రయోజనాలు ఏమి?

## సెక్షన్ - III

**4 × 2 = 8**

**సూచనలు :**

(i) క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్కదానికి సుమారు 50 పదాలలో జవాబులు వ్రాయుము.

(ii) ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

8. 'జాతీయ విద్యా ప్రణాళిక - పరిపాలన సంస్థ' (NIEPA) బాధ్యతలను తెలుపండి.

9. 'కాలక్రమ పట్టిక'ల లోని వివిధ రకాలను పేర్కొనండి.

10. 'సంస్థాగత ప్రణాళిక' ఆవశ్యకత ఏమి?

11. 'ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం - 1998' యొక్క లక్ష్యాలను పేర్కొనండి.

---

Total No. of Printed Pages : 3

తెలుగు పండిత శిక్షణా కోర్సు పరీక్ష, July, 2018

# 103(B) - T

## పేపరు – III, పార్టు – బి : ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ

## PAPER - III, Part - B : Information & Communication Technology

**సమయం : 1½ గంటలు** **గరిష్ఠ మార్కులు : 50**

### సెక్షన్ – I : టెక్నాలజి ఇన్ టీచింగ్

**(మార్కులు – 30)**

### డివిజన్ – I

**4 × 6 = 24**

**సూచనలు :**

*(i)* క్రింది ప్రశ్నలలో **నాల్గింటికి (4)** 200 పదములలో జవాబులు వ్రాయుము.

*(ii)* అవసరమైన చోట్ల బొమ్మలు గీయండి.

*(iii)* ప్రతి ప్రశ్నకు **6** మార్కులు.

1. విద్యా సాంకేతిక శాస్త్రంను నిర్వచించి దాని ఆవశ్యకత మరియు ఉపయోగాలను వివరించుము.

2. విద్యా విషయక టెలివిజన్ యొక్క ప్రయోజనాలను, పరిమితులను తెలుపుము.

3. భాషా ప్రయోజనాలను గూర్చి వ్రాయుము మరియు దానిని ఎలా ఉపయోగిస్తారో వివరించుము.

4. రేఖీయ కార్యక్రమయుత అభ్యసనం అనగా నేమి? దాని లక్షణాలను వివరించండి.

5. బోధనా ఉపకరణాలను నిర్వచించి, జ్ఞానేంద్రియాలు అభ్యసనాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తాయో వ్యాఖ్యానించుము.

6. తరగతి గది సమాచార ప్రసారంలోని రకాలను వివరించుము.

**డివిజన్ – II** $3 \times 2 = 6$

**సూచనలు :**

(*i*) **అన్ని** ప్రశ్నలకు 50 పదాలకు మించకుండా జవాబులు వ్రాయుము.

(*ii*) ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

**7.** కంప్యూటర్ సహాయక బోధనను (C.A.I.) వివరించుము.

**8.** రేఖలతో సులభంగా మనుషుల చిత్రాలు, వారి కదలికలను ఒక నాల్గింటిని గీయండి.

**9.** ప్రక్షేపిత మరియు అప్రక్షేపిత ఉపకరణాలు అనగా నేమి? ఒక్కొక్కదానికి రెండేసి ఉదాహరణలు ఇవ్వండి.

**సెక్షన్ – II : ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజి**

**(మార్కులు – 20)**

**డివిజన్ – I** $2 \times 6 = 12$

**సూచనలు :**

(*i*) ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి (2)** 200 పదాలలో జవాబులు వ్రాయుము.

(*ii*) అవసరమైన చోట్ల బొమ్మలు గీయండి.

(*iii*) ప్రతి ప్రశ్నకు **6** మార్కులు.

**10.** ఇ–మెయిల్ వలన ప్రయోజనాలు ఏవి? పరిమితులు ఏవి?

**11.** ఇంటర్‌నెట్ సదుపాయాన్ని వినియోగించుకోవడానికి యూజర్‌కి ఏఏ పరికరాలు లేక సదుపాయాలు అవసరమో వివరించుము.

**12.** మైక్రోసాఫ్ట్ వర్డ్ లక్షణాలను (అంశాలను) వివరించుము.

**డివిజన్ – II** 4 × 2 = 8

**సూచనలు :**

(*i*) అన్ని ప్రశ్నలకు 50 పదాలలో జవాబులు వ్రాయండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

**13.** ఇంటర్ నెట్ గతిని మార్చేసిన www అనగా నేమి? వివరింపుము.

**14.** నీకు తెలిసిన 4 Mobile apps ను తెలిపి వాటి ఉపయోగంను తెలుపుము.

**15.** MS Excel అనగా ఏమి?

**16.** కంప్యూటర్ భాగాలను తెలుపుము.

---

**తెలుగు పండిత శిక్షణా కోర్సు పరీక్ష, July, 2018**

# 104 - T

**పేపరు – IV : తెలుగు బోధన పద్ధతులు**

**PAPER - IV : Methods of Teaching Telugu**

**సమయం : 3 గంటలు** **గరిష్ఠ మార్కులు : 100**

## విభాగం – అ

**2 × 14 = 28**

**సూచనలు :**

(*i*) ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 500 పదాలలో సమాధానములు రాయండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు **14** మార్కులు.

**1.** ఉన్నత స్థాయి తరగతిలో ఏదేని ఒక వృత్త పద్యాన్ని తీసుకొని సమగ్ర పాఠ్య పథకం రాయండి.

**లేదా**

ఉన్నత స్థాయి తరగతికి వ్యాకరణ బోధనలో గుణ సంధి బోధించుటకు సమగ్ర పాఠ్య పథకం రాయండి.

**2.** పఠనానికి ఇతర భాషా నైపుణ్యాలతో గల సంబంధాలను వివరించండి.

**లేదా**

ప్రధాన వాచకం, నిర్మాణం, లక్షణాలు, ప్రయోజనాలు వివరించండి.

## విభాగం – ఆ

**6 × 10 = 60**

**సూచనలు :**

(*i*) క్రింది ప్రశ్నలకు సుమారు 300 పదాలలో సమాధానములు రాయండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు **10** మార్కులు.

**3.** మాతృభాషా బోధన కుండవలసిన విశిష్ట లక్షణాలను వివరించండి.

**లేదా**

బోధనా మాధ్యమంగా తెలుగు ఆచరణలో అవరోధాలు వివరించండి.

4. బడికి రాక ముందు పిల్లలు మాట్లాడడం ఎలా నేర్చుకున్నారు? దీని తరగతి గది అన్వయం ఏమిటి?

**లేదా**

భాషణలో దోషాలు, నివారణ కృత్యాలను వివరించండి.

5. పఠన నైపుణ్యం పెంపొందించడానికి ప్రాథమిక తరగతులకు కృత్యాలను వివరించండి.

**లేదా**

పఠన నైపుణ్యం పెంపొందించడానికి ఉన్నత తరగతులకు కృత్యాలను వివరించండి.

6. లేఖనానికి పిల్లలనెలా సంసిద్ధులను చేస్తారో వివరించండి.

**లేదా**

విద్యా ప్రణాళిక మౌలికాంశాలు గురించి వివరించండి.

7. వివిధ స్థాయిలలో బోధించదగిన గద్య పాఠ్య భాగాలు గురించి వివరించండి.

**లేదా**

వివిధ స్థాయిలలో బోధించదగిన పద్య పాఠ్యభాగాలు గురించి వివరించండి.

8. మూల్యాంకనం భావనను వివరించి, నిరంతర సమగ్ర మూల్యాంకనం ప్రయోజనాలు రాయండి.

**లేదా**

లోప నివారణ బోధన చర్యలు/సవరణాత్మక బోధన చర్యలు గురించి వివరించండి.

## విభాగం – ఇ

3 × 4 = 12

సూచనలు :

(i) క్రింది ప్రశ్నలకు సుమారు 100 పదాలలో సమాధానములు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

9. బోధనా మాధ్యమంగా తెలుగు ప్రయోజనాలు వివరించండి.

లేదా

బోధనా మాధ్యమంగా తెలుగు ఆచరణలో అవరోధాలు, నివారణ చర్యలు వివరించండి.

10. పిల్లలు ఆసక్తికరంగా వినడానికి మనమేం చేయాలి?

లేదా

పఠనంలో పిల్లలు ఎదుర్కొనే సమస్యలు, నివారణ చర్యలు సూచించండి.

11. పిల్లలలో మంచి దస్తూరి పెంపొందించడానికి చేపట్టే కార్యక్రమాలు రాయండి.

లేదా

ఉత్తమ పాఠ్య పుస్తకం లక్షణాలు రాయండి.

Total No. of Printed Pages : 3

తెలుగు పండిత శిక్షణా కోర్సు పరీక్ష, July, 2018

# 105(A) - T

**పేపరు – V : పార్టు – ఎ : సామర్థ్యాల పెంపుదల – ఆరోగ్య మరియు వ్యాయామ విద్య, కళా విద్య మరియు పని విద్య**

**PAPER - V, Part - 'A' : Capacity Building - Physical & Health Education, Art Education and Work Education**

**సమయం : 1½ గంటలు** **గరిష్ఠ మార్కులు : 50**

---

**సెక్షన్ – I : ఆరోగ్య మరియు వ్యాయామ విద్య** **5 × 4 = 20**

**సూచనలు :**

(*i*) క్రింది వానిలో ఏవేని **5** ప్రశ్నలకు సుమారు 100 పదాలలో సమాధానాలు వ్రాయండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

**1.** వ్యాయామ విద్యను నిర్వచించి, వ్యాయామ విద్యకు, సాధారణ విద్యకు గల సంబంధమును వ్రాయుము.

**2.** యోగా (Yoga) అంటే ఏమిటి? యోగా వల్ల ఉపయోగములను తెలుపుము.

**3.** వ్యాయామ విద్యా లక్ష్యాలను పేర్కొనండి.

**4.** పాఠశాల నిర్వహించే సాధారణ క్రీడలను గూర్చి విశదీకరించుము.

**5.** వినోదపు ఆటలు అనగా నేమి?

**6.** ప్రథమ చికిత్సను నిర్వచించి, కాలిన గాయాలకు చేయవలసిన ప్రథమ చికిత్సను వ్రాయండి.

## సెక్షన్ – II : కళా విద్య 5 × 3 = 15

**సూచనలు :**

(*i*) క్రింది వాటిలో ఏవేని **5** ప్రశ్నలకు సుమారు 80 పదాలలో సమాధానాలు వ్రాయండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు **3** మార్కులు.

**7.** 'భరత నాట్యం' గురించి వ్రాయండి.

**8.** విద్యార్థులలో కళా విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, వివిధ స్థాయిలలో చేపట్టే ప్రోత్సాహక కార్యక్రమాలు తెలపండి.

**9.** 'రాగం' అంటే ఏమిటి? సంగీతములోని రాగముల రకాలు గూర్చి వ్రాయండి.

**10.** పెయింటింగ్ అంటే ఏమిటి? ఎన్ని రకాలు?

**11.** మీ పాఠశాల సౌందర్యీకరణకు నీవు ఏమి చేసెదవు?

**12.** తోలు బొమ్మలను తయారు చేయు విధానమును తెలుపుము.

## సెక్షన్ – III : పని విద్య 5 × 3 = 15

**సూచనలు :**

(*i*) క్రింది వానిలో ఏవేని **5** ప్రశ్నలకు సుమారు 80 పదాలలో సమాధానాలు వ్రాయండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు **3** మార్కులు.

**13.** పని అనుభవం యొక్క సామాజిక – ఆర్థికపరమైన ఆధారాన్ని చర్చించండి.

**14.** పని–అనుభవం మూల్యాంకనా విధానం వివరించుము.

**15.** వ్యర్థ పదార్థ వస్తువులను బోధనాభ్యసన సామగ్రిగా (T.L.M.) ఎలా ఉపయోగిస్తారో వివరించుము.

**16.** ప్రాథమికోన్నత పాఠశాల కొరకు పని అనుభవం వార్షిక ప్రణాళికను రూపొందించండి.

**17.** మీ పాఠశాలలో బడితోటను నిర్వహించు విధానమును వ్రాయుము.

**18.** 'శ్రమ గౌరవం' (Dignity of Labour) ను నిర్వచించండి.

Total No. of Printed Pages : 4

**తెలుగు పండిత శిక్షణా కోర్సు పరీక్ష, July, 2018**

# 105(B) - T

**పేపరు – V : పార్టు – బి : భాషాభివృద్ధి – తెలుగు**

**Paper - V : Part - B : Language Development for T.P.T.**

**సమయం : 1½ గంటలు** **గరిష్ఠ మార్కులు : 50**

## సెక్షన్ – ఎ  1 × 16 = 16

**సూచనలు :**

(i) క్రింది ప్రశ్నకు 500 పదాలలో సమాధానం రాయండి.

(ii) ప్రశ్నకు **16** మార్కులు.

**1.** తెలుగు భాషపై ఇతర భాషల ప్రభావాన్ని గురించి సోదాహరణముగా వివరించండి.

**లేదా**

అధికార భాషగా తెలుగు అమలులో ఎదురౌతున్న అడ్డంకులు, సమస్యలు, అవరోధాలు వివరించండి.

## సెక్షన్ – బి  4 × 6 = 24

**సూచనలు :**

(i) క్రింది ప్రశ్నలకు సుమారు 250 పదాలలో సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **6** మార్కులు.

**2.** గ్రాంథిక భాష ముఖ్య లక్షణాలు, ప్రయోజనాలు వివరించండి.

**లేదా**

మాండలిక భాష ముఖ్య లక్షణాలు తెలిపి, ఒకే భాషలో వేరు వేరు మాండలికాలు ఏర్పడటానికి కారణాలు తెలపండి.

3. రాయల నాటి కవులు, వారి రచనలు గురించి రాయండి.

లేదా

వచన ప్రక్రియలో ఏవైనా రెండింటిని వివరించండి.

4. ప్రామాణిక భాష అంటే ఏమిటి? ప్రామాణిక భాష లక్షణాలు వివరించండి.

లేదా

అధికార భాషగా తెలుగు అమలుకు జరిగిన కృషి పరిణామక్రమం వివరించండి.

5. అధికార భాషా సంఘం ఆశయాలను తెలపండి.

లేదా

అధికార భాషగా తెలుగుకు పూర్వ వైభవాన్ని స్థాపించడానికి తీసుకోవలసిన చర్యలు వివరించండి.

## సెక్షన్ – సి

$5 \times 1 = 5$

సూచన :

క్రింది ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాలలో ఒక సమాధానం సమాధాన పత్రంలో గుర్తించండి.

6. కంకంటి పాపరాజు రాసిన ప్రబంధం

(క) విష్ణుమాయా విలాసం

(ఖ) ఉత్తర రామాయణం

(గ) సారంగధర చరిత్ర

(ఘ) ప్రభావతీ ప్రద్యుమ్నం

**7.** రెండవ కృష్ణదేవరాయలుగా కీర్తి పొందిన తంజావూరు రాజు

(క) రాజనాథ నాయకుడు

(ఖ) రఘునాథ నాయకుడు

(గ) రామనాథ నాయకుడు

(ఘ) రఘునాథ నాయుడు

**8.** "ఆంధ్ర పండిత భిషక్కుల భాషా బేషజం" అనే గ్రంథ రచయిత

(క) జయంతి రామయ్య పంతులు

(ఖ) కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి

(గ) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

(ఘ) గిడుగు రామమూర్తి పంతులు

**9.** గురజాడ రచనలలో పూర్తిగా లభ్యం కాని రచన

(క) మాటల మబ్బులు

(ఖ) సుభద్ర కావ్యం

(గ) ఋతు శతకం

(ఘ) పుష్పలావికలు

**10.** సంస్కృతంలో "అయః పిండమ్" అని ప్రసిద్ధి చెందిన గ్రంథం

(క) భీమఖండం

(ఖ) కాశీఖండం

(గ) శృంగార నైషధం

(ఘ) క్రీడాభిరామం

## సెక్షన్ – డి 5 × 1 = 5

**సూచన :** ఈ క్రింది ఖాళీలను సరియైన సమాధానాలతో పూరించి మీ సమాధాన పత్రంలో రాయండి.

**11.** ఆముక్త మాల్యదకు మరో పేరు ...............

**12.** తిరుపతి వేంకట కవులు ..............., ............... అనే రెండు కావ్యాలు రచించారు.

**13.** విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు నవలా రచయిత ...............

**14.** 'రక్త గానం' అనే పేరుతో యుద్ధ ప్రచార గీతాలు రాసిన కవి ...............

**15.** 'చరమ రాత్రి' కథల సంపుటి రచయిత ...............